## 23

# నీకు ప్రశ్నలున్నాయా?

# దేవునికి జవాబులున్నాయి!

## (6:9-11)

"మొదటి క్రైస్తవ డ్రామా"[1] తెర నాలుగు సార్లు లేచింది. భయంకరమైన గుర్రాల మీద రౌతులు భూలోకానికి అడ్డంగా సవ్వారి చేసి, నాశనపు అడుగుజాడలను మిగిల్చిన దృశ్యాన్ని యోహాను నాలుగు సార్లు చూచాడు.

డెక్కల ధ్వనులు చెరిగిపోతుండగా, తెర అయిదవ సారి మెల్లగా లేస్తుంది. ఆ నాలుగు పాడుచేసే సవ్వారీల అనంతరం చంపబడ్డవారి మొత్తం చూడడంలో యోహాను ఆశ్చర్యపడియుండడు. నిశ్శబ్దంగాను, చీకటియై విచారంగానున్న విశాలమైన సంపూర్ణ దృశ్యాన్ని చిందరవందరగా ధూళిలో పడవేయబడియున్న దేహాలను చూడాలని యోహాను ఎదురు చూచియుంటాడు. దానికి బదులు, యోహాను చెవ్వులు గొప్ప స్వరం వినసాగాయి – బాధింపబడిన స్వరాల పల్లవిని విన్నాడు.

తెర లేచినప్పుడు, యోహాను నిజంగా నలుగురు గుర్రపు రౌతుల చేతిపనికొరకు చూస్తున్నాడు, కాని అది భౌతిక ప్రపంచపు సెట్టింగు కాదు. అయితే, అతడు ఆత్మల లోకాన్ని తిలకిస్తున్నాడు. దానికి వెనుక తట్టు దేవుని భద్రమైన చోటు ఉంది. రంగ స్థలానికి మధ్య భాగంలో గొప్ప బలిపీఠమొకటి ఉంది. ఆ బలిపీఠం చుట్టునున్న దరితట్టునుండి ఆ స్వరాలు వస్తున్నట్టున్నాయి.

యోహాను కన్నులు సర్దుబాటు చేసికొన్నాయి, బలిపీఠపు అడుగు భాగంలో నీడవంటి ఆకారాలను అతడు చూచాడు: ఆ గుర్రపు రౌతులు క్రూరమైన సవ్వారీలలో భాగంగా జరిగిన హింసలో తమ అశువులను అర్పించిన క్రైస్తవుల ఆత్మలు కన్పించాయి. హతసాక్షుల యొక్క చేతులు దేవుని ఆశ్రయంతట్టు చూపబడ్డాయి, మరియు వారి స్వరాలు తికమక నింపబడ్డాయి.

తాను చూచినదానిని యోహాను ఈ మాటల్లో చెప్పాడు:

> ఆయన అయిదవ ముద్రను విప్పినప్పుడు, దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును వధింపబడినవారి ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని. వారు – నాథా, సత్యస్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలువేసిరి. తెల్లని వస్త్రము వారిలో ప్రతివాని కియ్యబడెను; మరియు – వారివలెనే

చంపబడబోవువారి సహదాసులయొక్కయు సహోదరులయొక్కయు లెక్క పూర్తియగు వరకు ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను (6:9–11). (పేజీ 137 చూడు.)

యోహాను వారి కలతను గ్రహించియుండవచ్చు. "హతులైన తన సేవకులను బట్టి ఆయన ప్రతిదండన చేయును తన విరోధులకు ప్రతీకారము చేయును" అని దేవుని కార్యాన్ని గూర్చి మోషే రాశాడు (ద్వితీయోపదేశకాండము 32:43). ప్రభువైన యేసు దానికి అంగీకరించారు: "దేవుడు తాను ఏర్పరచుకొనినవారు దివారాత్రులు తన్ను గూర్చి మొఱ్ఱపెట్టుకొనుచుండగా వారికి న్యాయము తీర్చడా ... ?" (లూకా 18:7; KJV). వారి హింసను ఎందుకు కొనసాగిస్తున్నాడో ఆది క్రైస్తవులు ఆశ్చర్యపడుతూ ఉండవచ్చు.

"బలిపీఠం క్రిందనున్న" వారిచే అడుగబడిన ప్రశ్నను యోహాను యోచిస్తుండగా తెర దించబడింది. ఆ ప్రశ్న తన మనస్సులో సుడిగాలిలా తిరుగుతూ ఉండగా అతడు చీకటిలో కూర్చుండియుండినట్టు నేను ఊహించగలను. దేవుని చివరి జవాబు ఏమై ఉంటుంది?

జవాబుకొరకన్నట్టు, తెర తిరిగి ఎత్తబడింది. మరోసారి ఆ ధ్వనులు యోహాను చెవులపై దాడి చేశాయి; అయితే ఈసారి, స్వరాలకు బదులుగా, మహా ధ్వనులును, రుద్దుకున్న శబ్దాలును వినవచ్చాయి: మహా విశ్వమంతా మునిగిపోతున్నట్టు అనిపించింది! యోహాను చూచింది అతన్ని వణికించి యుండవచ్చు. అతడు వ్రాస్తుండగా తన చెయ్యి వణికియుంటుందా?

ఆయన ఆరవ ముద్రను విప్పినప్పుడు నేను చూడగా పెద్ద భూకంపము కలిగెను. సూర్యుడు కంబళివలె నలుపాయెను, చంద్రబింబమంతయు రక్తవర్ణమాయెను, పెద్ద గాలిచేత ఊగులాడు అంజూరపు చెట్టునుండి అకాలపు కాయలు రాలినట్టు ఆకాశ నక్షత్రములు భూమిమీద రాలెను. మరియు ఆకాశమండలము చుట్టబడిన గ్రంథమువలెనై తొలగిపోయెను. ప్రతి కొండయు, ప్రతి ద్వీపమును వాటివాటి స్థానములు తప్పెను. భూరాజులును, ఘనులును, సహస్రాధిపతులును, ధనికులును, బలిష్ఠులును, ప్రతి దాసుడును, ప్రతి స్వతంత్రుడును కొండ గుహలలోను బండల సందులలోను దాగుకొని – సింహాసనాసీనుడైయున్నవాని యొక్కయు గొఱ్ఱెపిల్ల యొక్కయు ఉగ్రత మహాదినము వచ్చెను; దానికి తాళజాలినవాడెవడు? మీరు మామీద పడి ఆయన సన్నిధికిని గొఱ్ఱెపిల్ల ఉగ్రతకును మమ్మును మరుగు చేయుడి అని పర్వతములతోను బండలతోను చెప్పుచున్నారు (6:12–17).

అయిదు, ఆరు ముద్రలు విప్పబడగా బయలుపరచబడిన దృశ్యాలకంటె అధికమైన రంగ స్థల దృశ్యాలను ఊహించడం కష్టం. ఈ దృశ్యాల భావమేమి? ఏదో ఒకవిధంగా ఆ రెండింటికి సంబంధముందా?

రెండవ ప్రశ్నకు సంబంధించి, అయిదవ ముద్ర దృశ్యంలో అడుగబడిన ప్రశ్నకు ఆరవ ముద్రలో దేవుని సమాధానముందని నేను నమ్ముతాను. మొదటి ప్రశ్నకు మనం జవాబు చెప్పతామని నిరీక్షిస్తున్నాను: – "వారి భావమేమి?" అనేది ఈ పాఠంలోను తరువాత దానిలోను చూస్తాం. ఈ పాఠంలో, అయిదవ ముద్రను పరిశీలించుదాం,

తరువాత దానిలో ఆరవ ముద్రను చూస్తాం. అయిదవ ముద్ర సందేశాన్ని వ్యక్తిగతంగా చేసికొనడానికి, ఈ స్టడీని, "నీకు ప్రశ్నలున్నాయా? దేవునికి జవాబులున్నాయి"[2] అని నేను దీన్ని పిలుస్తున్నాను.

## నీకు ప్రశ్నలున్నాయి (6:9, 10)

### ప్రశ్న యొక్క సెట్టింగ్

అయిదవ ముద్రను విప్పినప్పుడు కన్పించిన దృశ్యం యొక్క వివరాలను చూడ ప్రయత్నించుదాం. పలు వాస్తవాలు విదితమైయున్నాయి. మొదటిగా చిత్రింపబడినవారు హతసాక్షులు;[3] "దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును వధింపబడినవారి" ఆత్మలవి (9బి వ.). "వధింపబడిన" అనే పదమే క్రీస్తు మరణ సందర్భంలో ఉపయోగింపబడింది (5:6, 9, 12; 13:8 కూడ చూడు).[4] యోహాను ఎందు నిమిత్తము పరవాసిగా చేయబడ్డాడో అందు నిమిత్తమే వారు వధింపబడ్డారు (1:9; 1:2 కూడ చూడు). వారు చక్రవర్తి "విగ్రహానికి మ్రొక్క నిరాకరించారని" (13:15), అందుకే "శిరచ్ఛేదనం" చేయబడ్డారని చెప్పబడింది (20:4). మరణంచేత భయపెట్టినా, వారు నమ్మకంగానే నిలిచిపోయారు (2:10); క్రీస్తు కార్యం కొరకు తమ జీవితాలను వారు ఉచితంగా సమర్పించారు.

"... జనులు మిమ్మును శ్రమలపాలుచేసి చంపెదరు; మీరు నా నామము నిమిత్తము సకల జనములచేత ద్వేషింపబడుదురు" అని ప్రభువు తన శిష్యులను ముందుగానే హెచ్చరించారు (మత్తయి 24:9). స్తెఫనును రాళ్లతో కొట్టి చంపినది మొదలు (అపొస్తలుల కార్యములు 7:58-60), యాకోబును ఖడ్గంతో చంపడం (అపొస్తలుల కార్యములు 12:1, 2; మార్కు 6:22-29)తో పాటు, క్రైస్తవ హతసాక్షుల రక్తంతో భూమి తడిచింది. అప్పటినుండి, యేసును వెంబడించేవారిపైన రోమా సామ్రాజ్యం "హింసా ద్వారాన్ని" తెరిచింది.[5] ప్రకటన వ్రాసే సమయానికి, హతసాక్షుల జాబితాలో ప్రభువునకు ప్రశస్తమైన పౌలును, అతని జత పనివారైన లూకా, తిమోతి, పన్నిద్దరి అపొస్తలులలో యోహాను తప్ప మిగిలినవారందరు, మనం ఎరుగని వేలకొలది యితర క్రైస్తవులు చేర్చబడ్డారు.

యోహాను హతసాక్షుల దేహాలను కాదు, వారి "ఆత్మలను" చూచాడన్న విషయం గమనించు. "ఆత్మలు" అనేది *psuche* అనేదాని బహువచనంనుండి వచ్చింది.[6] తరచుగా దానికి "ప్రాణము" అని అర్థం (మత్తయి 20:28; ప్రకటన 12:11).[7] ఇక్కడ, ఆ మాటకు అర్థం నిత్యమైన ఆత్మలను సూచిస్తుండవచ్చు.[8] మనిషి ఆత్మ తాను జీవించిన శరీర రూపాన్ని జ్ఞాపకం చేసేదిగా ఉంటుందని యూదులు తలంచేవారు (మత్తయి 14:26; లూకా 24:36, 37). (యోహాను స్నేహితుల్లోను, జతపనివారిలోను అనేకులు హతసాక్షులైయుండినందున, బలిపీఠం క్రిందవారిలో ఎవరినైనా అతడు గుర్తించి యుంటాడా అని నేను ఆశ్చర్యపోతున్నా.)

మరొక విదితమైన వాస్తవమేమంటే, ఆ పరిశుద్ధులు యింకను బ్రదికే ఉన్నారు.

మరణం అంతం కాదు. వారిని తాము లయపరచామని వారి శత్రువులు భావిస్తున్నారు. అయితే నిజానికి వారిని హతం చేసిన ఖడ్గం వారిని ప్రభువు సముఖానికి తెచ్చింది.[9] తామెవరో తమకేమి సంభవించిందో హతసాక్షులు ఎరిగే ఉన్నారు. కొందరు అనుకొన్నట్టు వారు కేవలం "నిద్రలో" ఉన్నవారు మాత్రం కారు.[10]

మూడవ విదితమైన తీర్మానమేమంటే, హింసాకాండ కొంతకాలంగా కొనసాగుతుంది – ఎందుకంటే, చాలినంత సమయం గతించిపోయిందని హతసాక్షులు ఒప్పింపబడి నట్టున్నారు. హింసాకాండ యింకను బలీయంగా మారుతుంది. ప్రకటనలోని గత అధ్యాయాలలో, అంతిపయను ఒక హతసాక్షియే (2:13) – ప్రస్తావించబడ్డాడు; కాని ఆ సంఖ్య బహు గొప్పదైయున్నట్టు ఆ దర్శనం తెలుపుతుంది. పైగా, హింసాకాండ యింకను ముగియలేదు "వారివలెనే చంపబడబోవువారి సహ దాసులయొక్కయు సహోదరుల యొక్కయు లెక్క పూర్తియగువరకు" కొంచెం కాలం పడుతుందని ప్రశ్నించేవారికి బదులివ్వబడింది (6:11).

దర్శనంలోని యితర వివరాలు ప్రాధాన్యత విదితం కాలేదు. ఉదాహరణకు, "బలిపీఠము క్రింద" అనే ప్రయోగం యొక్క భావమేమి?

ప్రకటన గ్రంథంలో బలిపీఠము యొక్క ప్రస్తావన పాత నిబంధన పదాల ఉపయోగంతో పొందిక కలిగియుంది, ప్రత్యేకించి దేవాలయం మరియు గుడారానికి సంబంధించిన అలంకార భాషా ప్రయోగం. ప్రకటనలో తరచుగా బలిపీఠము ప్రస్తావించ బడింది (8:5; 11:1; 14:18; 16:7లను చూడు). అతిపరిశుద్ధ స్థలం యొక్క ద్వారము ముందు బంగారు ధూపవేదికను అది సాధారణంగా మనకు గుర్తుచేస్తుంది (8:3; 9:13; నిర్గమకాండము 40:26, 27 చూడు). ఏదియెలాగున్నా, ప్రకటన 6లో, హతసాక్షులు తమ రక్తాన్ని దేవునికి అర్పణగా సమర్పించారు. రక్తబలులు బంగారు ధూపవేదికపై చేయబడలేదు. పరిశుద్ధ స్థలమునకు వెలుపల ఉన్న ఇత్తడి బలిపీఠము మీదనే దహన బలులు చేసేవారు (నిర్గమకాండము 39:39; 40:29).[11] Robert Mounce యిలా కామెంట్ చేశాడు, "ఆ బలిపీఠము దహన బలిపీఠమా లేక బంగారు ధూపవేదికయా అనే విషయం తేల్చుకొనడం ప్రాముఖ్యత కాకపోవచ్చు[12] ... యోహాను దర్శనంలో ఆ రెండును ఒకటిగా ఎందుకు కలిసిపోకూడదో కారణం తెలియదు."[13] బలి అనేది ఈ దర్శనము యొక్క ప్రధానమైన చర్చనీయాంశమైనందున, ఈ విషయంలో ఆ బలిపీఠము "యిత్తడి బలిపీఠమని" నేను వీక్షిస్తున్నాను (KJV).[14]

ఈ బలిపీఠం మీద బలులు ఎలా అర్పించబడ్డాయో చూడడానికి పాత నిబంధనను మనం తనిఖీ చేసినప్పుడు, "ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్దనున్న దహన బలిపీఠపుటడుగున బలి పశువు యొక్క రక్త శేషమంతయు పోయవలసియుంటుంది" (లేవీయకాండము 4:18; 7, 30; నిర్గమకాండము 29:12లను కూడ చూడు). జోసీఫస్ ప్రకారం, ప్రాయశ్చిత దినాన, రక్తము బలిపీఠము చుట్టు ముంగాలు లోతున ఉంటుంది. భూమిమీద రక్తం ఒలికించబడడమనేది ఆ వైదిక కర్మలో ఒక ప్రాముఖ్య భాగమైయుంది. ఎందుకంటె "రక్తము దేహమునకు ప్రాణము" అని దేవుడు తెలిపాడు (లేవీయకాండము 17:11ఎ; 14వ వచనం; ద్వితీయోపదేశకాండము 12:23 కూడ చూడు).

అప్పుడు మన తీర్మానం ఏమైయుంటుంది, హతసాక్షులైనవారి "ఆత్మలు" "బలిపీఠము క్రిందనుండడం" విశేషమైయుంటుంది. ఎందుకంటె, వారి రక్తము ప్రభువునకు బలిగా పోయబడింది.[15] తాను హతసాక్షిగా ఉండే స్థితిని గూర్చి మాట్లాడినప్పుడు, పౌలు యిదే రకమైన సింబాలిజంను ఉపయోగించాడు: "నేనిప్పుడే పానార్పణముగ పోయబడు చున్నాను, నేను వెడలిపోవు కాలము సమీపమై యున్నది" (2 తిమోతి 4:6).

## ప్రశ్నలోని తీవ్రత

ఈ పూర్వ చరిత్ర సమాచారం కలిగియుండి, బలి చేయబడినవారిచే అడుగబడిన ప్రశ్నను ఆలోచించడానికి మనం సిద్ధమైనవారమైయుండాలి. వారి ప్రశ్న ఆ దృశ్యానికి కేంద్రస్థానమైయుంది: "–నాథా, సత్యస్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలువేసిరి" (10 వ.).

ప్రశ్నలో ఫిర్యాదు చేసిన విషయం ఉండవచ్చు గాని, అందులో ఏ విధమైన అమర్యాద లేదు. "నాథా" అంటే "పరిపూర్ణ" అధికారంలో ఏలే[16] రాజును సూచించే పదంనుండి తర్జుమా చేయబడింది. తన యావత్ జీవితాన్ని వశపరచుకున్న యజమానుని ఒక (సేవకుడు కాదు) బానిస సంబోధించే విధానమది: "పరిశుద్ధుడు" అనే పదం దేవుడు పాపాన్ని సహించలేనివాడు గనుక హింసించేవారి అహంబావాన్ని నిరంతరం సహించలేడని గుర్తిస్తుంది. "సత్యస్వరూపీ" అని దేవుని సంబోధించడంలో, ఆయన తన వాగ్దానాన్ని నిలుపుకుంటాడు అని – తన ప్రజలకు న్యాయం తీర్చే వాగ్దానం అందులో చేర్చబడిందని గుర్తించబడింది. ఈ విశ్వాసులకు సంబంధించినంతమట్టుకు, దేవుడు వారికి న్యాయం తీర్చుడా అనేది ప్రశ్న కాదు, కాని ఎప్పుడు అనేది వారి అక్కరయైయుంది.

కలవరపెట్టు ప్రశ్న. నవీన పాఠకులను ఆకట్టుకొన్న ప్రశ్నలోని పగ తీర్చుకొనడానికి సంబంధించింది. క్రైస్తవ డాక్యూమెంటులో పగ తీర్చుకొనే ఐడియాకు స్థానమే లేదని కొందరు నిర్బంధిస్తారు.[17] "మనలను బాధించినవారికి రెండవ చెంప త్రిప్పమని యేసు బోధించలేదా?[18] ఆయనను సిలువ వేస్తుండగా యేసు తన శత్రువుల కొరకు ప్రార్థించలేదా అని వారడుగుతారు?"[19]

ఇది చిన్న విషయం కాదు, కాని ఈ ఆలోచనను పంచుకుంటాను:

(1) సమస్యలు, కష్టాలు వారి జీవితాల్లో ఎదురైనప్పుడు, హృదయ పరితాపకరమైన ప్రశ్నలు కొన్నిసార్లు క్రైస్తవులకు వస్తాయని ఈ లేఖనం గుర్తిస్తుంది. సర్వశక్తుడగు దేవునియందు విశ్వాసం కోల్పోనంతవరకు అలాటి ప్రశ్నలు రావడంలో తప్పు లేదని అది గుప్తం చేస్తుంది.

(2) ప్రతీకారం తీర్చుకొనడమనే కార్యక్రమాన్ని ఈ ఆత్మలు దేవుని చేతికి వదలి వేసియున్నవన్న సంగతిని గుర్తించడం ప్రాముఖ్యం. వ్యక్తిగతంగా పగతీర్చుకొనడం తప్పని క్రొత్త నిబంధన బోధిస్తుంది. అయితే, భక్తిహీనులను దేవుడు ఒకనాడు శిక్షిస్తాడన్న సంగతిని మాత్రం నొక్కి చెప్పుతుంది. ఉదాహరణకు, ఈ అంశం మీద రోమా 12:17-21లో పౌలు సందేశాన్ని ఆలోచించు. పౌలు తన పాఠకులకు యిలా ఆజ్ఞాపించాడు:

కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు; ... శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి. ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, ... నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము; ... కీడువలన జయింపబడక, మేలుచేత కీడును జయించుము.

ఏదియెలాగున్నా, కీడుకు ప్రతి కీడు చేయవద్దనే చర్చకు మధ్యలో, దేవుడు క్రైస్తవులకు న్యాయము తీర్చి తమ్మును బాధించినవారిని ఒక దినాన శిక్షించునని పౌలు నొక్కి చెప్పాడు. "ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక" అన్న తరువాత, "దేవుని ఉగ్రతకు చోటియ్యుడి – పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని **ప్రభువు** చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది" అని పౌలు తెలిపాడు (రోమా 12:19).

కీడుకు ప్రతికీడనేది వ్యక్తిగతంగా గాని, రహస్యంగా గాని నేరమనే విషయం క్రైస్తవులు గ్రహించాలి. నిజమైనదైనా, ఊహించిందైనా, ఏ ఎదిరింపుకైనా పగ తీర్చుకొనడం సహజమైన, న్యాయమైన అంగీకారమైన బదులైయున్నట్టు అనేకులు ప్రకటిస్తున్నారు.[20] "పగ తీపి!" అనే ఒక ప్రాచీన కేక ఉంది. నేడు కొందరు దానిని ఈ విధంగా వ్యక్తపరచు తారు: "నేను కోపపడను; నేను సమానంగా ఉంటా." పగ తీర్చుకొనడం అనే చర్చనీయాంశం మీద పుస్తకాలు, సినిమాలు ఎక్కువగా తీయబడుతున్నాయి. విలన్ తలమీద "హీరో" బాధలు, కలతలను కుప్ప వేస్తుంటే ప్రేక్షకులు సంబరపడిపోతుంటారు. యేసు అనుచరులుగా, ఈ ట్రెండ్‌లో మనం చిక్కుకొనిపోయే శోధనను మనం ప్రతిఘటించాలి. బైబిలు యింకను యిలా అంటుంది, "ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనుడి; మీరు ఒకనియెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి" (1 థెస్సలొనీకయులకు 5:15). పగ అనేది క్రైస్తవ్యం కాని తలంపును ఉద్వేగాలను పుట్టిస్తుంది. హృదయం పగను, ప్రేమను ఒకేసారి కలిగియుండలేదు.

మరోవైపు, దుష్టత్వం శిక్షింపబడాలని బోధిస్తుంది. దుష్టత్వాన్ని శిక్షించే దినం ఒకటి వస్తుందని అభయమిస్తుంది. గనుక గతంలో ప్రస్తావించిన లేఖన భాగాలవంటివి మనకున్నాయి: "హతులైన తన సేవకులనుబట్టి ఆయన ప్రతిదండన చేయును తన విరోధులకు ప్రతీకారము చేయును" (ద్వితీయోపదేశకాండము 32:43); "దేవుడు తాను ఏర్పరచుకొనినవారు దివారాత్రులు తన్నుగూర్చి మొఱ్ఱపెట్టుకొనుచుండగా వారికి న్యాయము తీర్చడా ... ?" (లూకా 18:7); "పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని **ప్రభువు** చెప్పుచున్నాడు" (రోమా 12:19బి).

రక్త పిపాసగా లేక క్రూరముగా ఉన్నట్టు ప్రకటన 6:10 భాష కొందరికి తోచినా, పాపము శిక్షింపబడకుండ నిరంతరం కొనసాగడం అనేది తప్పుగా అనేకులు భావిస్తారు. సాతానును, వాని దుష్ట శక్తులును చివరిగా నాశనం చేయబడాలని నీవు భావిస్తే, నీ తల ఆడించు.[21] నేను నిన్ను చూడలేను, కాని మీలో ఎక్కువమంది మీ తలలు ఆడించారని నాకు తెలుసు. మంచి బహుకరించబడాలని కీడు శిక్షింపబడాలని స్వభావ సిద్ధంగా మనకు తెలుసు, దానికి వ్యతిరేకమైనది నిజమనడం తప్పు.[22]

ఏదియెలాగున్నా, "దేవుని పగ తీర్చుకొనే పాత్ర" తీసికొనడం నీకు గాని, నాకు గాని సంబంధించింది కాదని నేను నొక్కి చెప్తుతాను.[23] పౌలు ఆజ్ఞను మరచిపోకు: "ప్రియులారా, మీకు మీరే పగ తీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి" పగ తీర్చుకొనడం దేవుని పని (రోమా 12:19).[24] "బలిపీఠం క్రిందనున్న" పరిశుద్ధులు చేస్తున్న పని యిదే.

(3) "ఎందాక?" అని కేకలు వేసినవారు వ్యక్తిగతమైన పగ తీర్చబడాలనుకునే దానికంటె దేవుని పని విషయంలో తాము నిర్దోషులని నిరూపించుకునే అక్కరతో ఉన్నారని కొంతమంది వ్యాఖ్యానకర్తలు ప్రతిపాదించారు – అది నిజమని నేను నమ్ముతున్నాను. దేవుడు వారిపై పగ తీర్చుకొనడంలో వీరుపొందే మేలేమీ లేదు; వారు తమ నిత్య స్వాస్థ్యమును అనుభవించే దారిలో ఉన్నారు. వారు దేవుని గౌరవం విషయంలో అక్కర కలిగియున్నారు. దేవుడు ఏమియు చేయనట్టయితే, రోమీయులు ఆరాధించే దేవతలతో పోల్చితే దేవుడు బలహీనుడని వారి శత్రువులు భావిస్తారని కాబోలు.

ఆలాటి అక్కర తరచుగా లేఖనాల్లో వినిపిస్తుంది. ఉదాహరణకు, కీర్తన 79 చదువు: కీర్తన రచయిత యిలా ప్రార్థించాడు, "మా రక్షణకర్తవగు దేవా, నీ నామ ప్రభావమును బట్టి మాకు సహాయముచేయుము నీ నామమునుబట్టి మా పాపములను పరిహరించి మమ్మును రక్షింపుము" (9 వ.). "నీ నామ ప్రభావమును బట్టి," "నీ నామము కొరకు"; జనులు దేవుని ఎలా చూస్తారో అనేదాన్ని గూర్చిన అక్కర వ్యక్తపరచబడింది. అప్పుడు రచయిత యిలా అడిగాడు, "–వారి దేవుడెక్కడనున్నాడని అన్యజనులు పలుకనేల?" (10ఎ వ.). "ఆయన నిజంగా దేవుడే అయ్యుంటే ఆయన ఏదైనా ఎందుకు చేయడు?" అని అన్యజనులు అనడం ప్రత్యేకమైన అపరాధమయ్యుంటుంది. ఈ హేతువును బట్టి, "నీ సేవకుల రక్తమును గూర్చిన ప్రతి దండన జరిగినట్లు అన్యజనులకు తెలియబడనిమ్ము" అని కీర్తన రచయిత విన్నవించుకున్నాడు (10సి వ.). "ప్రభువా, మా పొరుగువారు (అంటే, తమ చుట్టునున్న శత్రు దేశములవారు) నిన్ను నిందించిన నిందకు ప్రతిగా వారి యెదలోనికి ఏడంతలు నిందను కలుగజేయుము" అని అతడడిగాడు (12 వ.). "వారు మమ్మును నిందించిన నిందను అనలేదు," కాని "ప్రభువా, వారు **నిన్ను** నిందించిన నిందకు ప్రతిగా" అని అన్నారు (నొక్కి పలకడం నాది).

ఈ విషయాల్లో ప్రతి ఒక్కదాన్ని ఆలోచించినప్పుడు, బలిపీఠము క్రిందనున్నవారి విషాదకరమైన కేక "మన్నింపదగినది మాత్రమే కాదు కాని సరియైనది" అని అనిన Michael Wilcock సరిగా చెప్పాడు.[25]

శాశ్వతమైన ప్రశ్న. యోహాను దినాల్లో హతసాక్షులైనవారి మీదనుండి దృష్టిని దేవుని ప్రజానీకం మీదికి మరల్చుదాం. మొదటి శతాబ్దపు చివరి భాగంలో వినిపింపబడిన ప్రశ్న ప్రభువును వెంబడించ ప్రయత్నించేవారిని శాశ్వతంగా కలవరపెట్టుతునే ఉంది.[26] దావీదు యిలా అడిగాడు, "యెహోవా, ఎన్నాళ్లవరకు నన్ను మరచిపోవుదువు? నిత్యము మరచెదవా? నాకెంతకాలము విముఖుడవై యుందువు? ఎంతవరకు నా మనస్సులో నేను చింతపడుదును? ఎంతవరకు నా హృదయములో పగలంతయు దుఃఖా క్రాంతుడనై యుందును? ఎంతవరకు నాశత్రువు నామీద తన్ను హెచ్చించుకొనును?" (కీర్తన. 13:1, 2).

హబక్కూకు అదే ప్రశ్న అడిగాడు: "యెహోవా, నేను మొఱ్ఱపెట్టినను నీవెన్నాళ్లు ఆలకింపకుందువు? బలాత్కారము జరుగుచున్నదని నేను నీకు మొఱ్ఱపెట్టినను నీవు రక్షింపకయున్నావు" (హబక్కూకు 1:2). "ఎందాక?" అనే దానితో "ఎందుకు?" అనే ప్రశ్నను యిర్మీయా జోడించాడు: "దుష్టులు తమ మార్గములలో వర్ధిల్లనేల? మహా విశ్వాసఘాతకులు సుఖింపనేల? ... భూమి యెన్నాళ్లు దుఃఖింపవలెను? దేశమంతటిలోని గడ్డి ఎన్నాళ్లు ఎండిపోవలెను?" (యిర్మీయా 12:1సి-4ఎ).

విశ్వాసులు ఎల్లవేళల ఈ ప్రశ్నలతో సతమతమౌతున్నారు. దుష్టులను శిక్షించి నీతిమంతులకు న్యాయం జరిగిస్తానని దేవుడు వాగ్దానం చేశాడు, కాని అది ఎంత అరుదుగా జరుగుతుందంటే, అంతలో మన ఓర్పును పోగొట్టుకుంటాం. మన చుట్టు పారజూచినట్టయితే, భక్తిగలవారు తరచుగా అణచబడినట్టును భక్తిహీనులు వర్ధిల్లినట్టును కన్పిస్తుంది.

**ఈ లోకంలో**




మన హృదయాలలో, సమస్తాన్ని దేవుడు మేలుకొరకు మల్చుతాడని మనం నమ్ముతాం. కాని ఆయన దాన్ని ఎప్పుడు జరిగిస్తాడు? గత కాలంలోని యితరులవలెనే దేవుడు కాల నిర్ణయ పట్టికతో మనకు సమస్య ఉంది.[27] నేను, నీవు అడిగే ప్రశ్నకు అది మనలను తెస్తుంది.

వ్యక్తిగతమైన ప్రశ్న. మనకు యింకా ప్రశ్నలున్నాయి. కొన్నిసార్లు మన ప్రశ్నలు ప్రకటన 6:10లోని ప్రశ్నలవలె ఉంటాయి. గట్టిగా నాటబడిన ప్రతిదీ వదులయ్యేలా కనబడే లోకంలో మనం జీవిస్తున్నాం.[28] "ఈ లోకం ఎక్కడికి వస్తుంది?"; "ప్రభువు ఈ సంగతులను ఎంత కాలం జరుగనిస్తారు?"; "ఈ గందరగోళాన్ని చక్కపరచడానికి ఎందాక? ప్రభువా?" అంటూ మన తలలు ఆడిస్తాం.

కొన్నిసార్లు మన ప్రశ్న ఎక్కువ వ్యక్తిగతమయ్యింది: "నా జీవితంలో తప్పుగా వెళ్లుతున్న దీనిని ప్రభువా, నీవెప్పుడు బాగుచేస్తావు?" యోహాను దినాల్లోని క్రైస్తవులవలె నీవు ఒకవేళ – నీ కుటుంబములోని ఒకరివలన, నీ గత స్నేహితునివలన, లేక నీ పొరుగువానివలన – నీవు హింసింపబడుతూ ఉండవచ్చు. నీకు కీడు చేసినప్పుడు సయితం సరియైనదే కేవలం నీవు చేయ ప్రయాసపడుతున్నావనుకుందాం. నీవు నిష్కపటివై, నీ పనిని నీవు చేసికొంటూ వెళ్లుతున్నా, యజమానుని కేవలం పొగడుతుండే సోమరివాడికే ప్రొమోషన్ యివ్వబడిందనుకో.

ప్రవక్తయైన యిర్మీయావలె, నీ ప్రశ్నకు "ఎందుకు?" అనే మాట చేర్చావు: "ప్రభువా, నాకు ఎందుకు యిన్ని సమస్యలు?" "ప్రభువా, ఎందుకు నా జంట [లేక నా బిడ్డ] చనిపోవాలి?" "ప్రభువా, నా పిల్లలను నేను సరిగానే పెంచాను, వారెందుకు తప్పు మార్గానికి వెళ్లాలి?" "ప్రభువా, నేను నా అవసరతలను ఎందుకు తీర్చుకోలేకపోతున్నాను?" "ప్రభువా, ఎందుకు నాకు ఈ క్యాన్సర్ [లేక కుష్ఠ రోగం లేక గుండె జబ్బు] ఎందుకు వచ్చింది?" "ప్రభువా, నేనెంతకాలం సహించాలో తెలియడం లేదు! నీవు సహాయ పడకుండ, *ఎందాక? ఎందాక?*"

9, 10 వచనాల్లోని దృశ్యాన్ని మరో క్షణంసేపు చూడు. నీ మనస్సుకు వచ్చే మాటలేమి? "ఓర్పులేని తనమా"? "తికమకయా"? "దిగ్భ్రమమా"? "కలతపరచ బడుటయా"? "సంకటపెట్టబడుటయా"? దేవుని ప్రజలు అణచబడ్డారు, అయితే దేవుడు దాని విషయం ఏమియు ఎందుకు వెంటనే చేయకున్నాడు! వారు ఎంతగా కలవరపడి ఉంటారో నీవు చూడవచ్చు.

## దేవునికి జవాబులున్నాయి (6:11)

"నీకు ప్రశ్నలుంటే," "దేవునికి జవాబులున్నాయి" ఈ పాఠం యొక్క పేరులోనే యిది వ్యక్తపరచబడింది. మన లేఖన భాగంలో ఏ జవాబులుంటాయో చూడవలసిన సమయమిది – మొదటి శతాబ్దంవారికీ మనకు కూడా.

**అప్పుడు దేవుని జవాబులు**

11వ వచనం చదివినప్పుడు, మనం నిరాశపడవచ్చు – ఎందుకంటె పరిశుద్ధుల కేకను దేవుడు అలక్ష్యం చేసినట్టు మొదటిగా కన్పిస్తుంది. "ఎందాక?" అనే ప్రశ్న జవాబు చెప్పబడనిదై గాలిలో తేలాడుతున్నట్టు కన్పిస్తుంది:

> తెల్లని వస్త్రము వారిలో ప్రతివారికియ్యబడెను; మరియు – వారివలెనే చంపబడ బోవువారి సహదాసులయొక్కయు సహోదరులయొక్కయు లెక్క పూర్తియగువరకు ఇంక కొంచెము కాలము[29] విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను (11 వ.).

ఏదియెలాగున్నా, యింకా ముందుకు చదివినపిమ్మట ఆ వచనంలోనే జవాబు యివ్వబడినట్టు మనం చూస్తాం. అమరిక, కార్యము, మరియు హెచ్చరికలోను, మూడు భాగాలుగా జవాబు కన్పిస్తుంది. ప్రాథమికమైన జవాబు, "నేను మంచే చేస్తానని నీవు నమ్మవలసి ఉంది." ఆ మూడు భాగాలు యివి:

(1) *"నన్ను నమ్ము: నీవు గ్రహించలేవు."* హతసాక్షులకు తెల్లని వస్త్రములు యివ్వబడి, "విశ్రాంతి" తీసికొమ్మని చెప్పబడిన వాస్తవం దేవుడు వారిని గాని, వారి ప్రశ్నను గాని అలక్ష్యం చేయలేదని మనకు తెలుపుతోంది. అలాటప్పుడు, ఆయన వారికెందుకు బదులివ్వలేదు? వారు గ్రహింపలేరనే ఉద్దేశంతోనే కాబోలు. "ఎందాక?" అనే ప్రశ్నను యితర చోట్ల చూడు.[30] మొత్తం మీద దేవుని ఏర్పాట్లకును, ఉద్దేశాలకును

సంబంధించినంతమట్టుకు, నరమాత్రులు గ్రహించడానికి సామర్థ్యంగలవారు కారు (యెషయా 55:8, 9).[31]

J. W. Roberts ఇలా అన్నారు, "ప్రశ్నించేవారి అక్కరకంటె దేవుని అక్కర బహు విశాలమయ్యింది"[32] – అది నిస్సందేహమైన సత్యం. హతసాక్షులు మాత్రం ప్రస్తుత మందు అక్కర కలిగియున్నారు, ప్రభువుకైతే దూరదృష్టి భావన కలిగియున్నారు.

(2) *"నన్ను నమ్ము: నేను నిన్ను గూర్చిన అక్కర కలిగియున్నాను."* ఆ ప్రశ్నకు దేవుడు ఏ విధమైన జవాబు నేరుగా మాటల్లో యివ్వకపోయినా, అక్కర లేనట్టు దాని భావం కాదు. రోమా 8లోని పౌలు మాటలు యిక్కడ తగినవైయున్నాయి:

> క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా – నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడినవారము వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడినవారము. అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను (రోమా 8:35–39).

హింసలు, శ్రమలు దేవుని ప్రేమను లేదనలేవు.

ఆలోచిస్తున్న లేఖన భాగంలో, పరిశుద్ధులకు తెల్లని వస్త్రముల నిచ్చుటతో దేవుడు వారికి తన ప్రేమను కనుపరచాడు. తెల్లని వస్త్రములు తరచుగా ప్రకటన గ్రంథమందు[33] దేవుని అంగీకారాన్ని సూచించడానికి ప్రస్తావించబడ్డాయి: ఇవి *వాగ్దానపు వస్త్రాలు.* ఏడు సంఘాల ఉత్తరాలలో, జయించినవారికి "తెల్లని వస్త్రాలు" వాగ్దానం చేయబడ్డాయి (3:5). ఇవి *విజయ వస్త్రాలు.* తెలుపు విజయానికి గురుతైన రంగు.[34] భూనివాసులకు అది ఎలా కన్పించినా, క్రైస్తవ్యపు హేతు రూపమైనది విజయవంతమైనది; తమ విశ్వాసం కొరకు చనిపోయినవారు వ్యక్తిగతంగా జయించినవారు. ఇవి *గౌరవపదమైన వస్త్రాలు.* "పరలోక సింహాసనపు గదికి సంబంధించిన ఆస్థాన వస్త్రాలు" అని వీటిని John Bowman సూచించాడు. "ఆ ప్రాంతానికి సంబంధించిన ప్రభువులకు కాక ఆ రాజ వస్త్రాలు మరెవరికి అనుగ్రహింపబడతాయి?" అని అతడన్నాడు.[35] వచ్చే అధ్యాయంలో, "యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము … తెల్లని వస్త్రములు ధరించుకొన్నవారై" అని మనం చదువుతాం (7:9).

ఈ విధంగా, పరిశుద్ధులకు తెల్లని వస్త్రాలు యివ్వడంలో, "నేను మిమ్మును మరచిపోలేదు. మీరు ఏమి భరించవలసి వచ్చిందో అంతా నాకు తెలుసు. నా ప్రేమకు రుజువుగా నేను మీ మీద ఈ వస్త్రాలను ధరింపజేసి, నిత్య ఆనందాన్ని నేను మీకు వాగ్దానం చేస్తున్నాను!" అని ఆయన చెప్పారు.

(3) *"నన్ను నమ్ము: అంతా బాగా ఉండబోతుంది."* పరిశుద్ధుల కొరకు దేవుడు ఏదో యొకటి చేయడం మాత్రమే కాదు; ఆయన ఏదో యొకటి కూడ చెప్పాడు: "ఇంక

కొంచెము కాలము విశ్రమించవలెనని[36] వారితో చెప్పబడెను" (11బి వ.). "విశ్రమించుట మంటే," "వేచియుండుడని" అర్థమిస్తుంది. "సహనము కలిగియుండుడని" గుప్తం చేయ బడింది. "కొంచెం ఎక్కువసేపు నెమ్మదిగా ఉండమని" వారు చెప్పబడ్డారని Goodspeed తర్జుమా చేశాడు.[37] ప్రకటనలో తరువాత, "విశ్రమించి నెమ్మదిగా ఉండే స్థితిని" ఈ మాట సూచిస్తుంది: "అంతట–ఇప్పటినుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకమునుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే; వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు" (14:13). 6:11లోని "విశ్రాంతి," 14:13లోని "విశ్రాంతి" ఒకటే అయ్యుండవచ్చు.

"–వారివలెనే చంపబడబోవువారి సహదాసులయొక్కయు సహోదరులయొక్కయు లెక్క పూర్తియగువరకు" (11సి వ.). దేవుని చేతిలో కాలిక్యులేటర్[38] ఉన్నట్టును చంపబడ బోవువారి సంఖ్య ఒక నిశ్చయమైన మొత్తానికి వచ్చి చేరేవరకు ఆయన లెక్కిస్తున్నట్టును యిది యింప్రెషన్ను కలిగిస్తుంది. నీ వద్ద NASB ఉన్నట్టయితే, "the number of" అనే మాటలు ఇటాలిక్స్‌లో ఉండి, తర్జుమా చేసినవారిచేత చేర్చబడ్డాయని సూచిస్తున్నాయి. ఆది భాషలో ఏముందంటే, "వారివలెనే చంపబడబోవువారి సహదాసులయొక్కయు సహోదరులయొక్కయు లెక్క పూర్తియగువరకు ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని ..." the NCV ఈ ఐడియాను తెలుపుతుంది: "క్రీస్తు సేవలోనున్న సహ దాసులును, సహోదర సహోదరీలును వారివలె యింకను చంపబడవలసియున్నారు. ఇదంతయు ముగియువరకు వారు వేచియుండవలెను." 11వ వచనం చివరి భాగాన్ని Leon Morris యిలా కామెంట్ చేశాడు,

> ప్రత్యేకించి హతసాక్షుల సంఖ్య యింత కావాలని దేవుడు కోరుతున్నట్టును, ఎలాగో ఆ సంఖ్యకు వచ్చి చేరేవరకు ఆయన వేచియున్నాడని దాని భావం కాదు. (కాని, దాని భావమేమంటే) ఆయన తన ఏర్పాటులో పని చేస్తున్నాడు, ఆ ఏర్పాటులో యితర హతసాక్షులకు చోటుంది. ఆ ఏర్పాటు త్వరపెట్టబడదం లేదు ఆలస్యం చేయబడదం లేదు.[39]

ఎక్కువ సమయం పోనివ్వడానికిని, ఈ విధంగా ఎక్కువ మంది క్రైస్తవులు చంపబడేలా అనుమతించడానికిని దేవుని ఏర్పాట్లు ఏమైయుంటాయి?[40] రెండవ పేతురు 3 ఒక సంగతిని చూపుతుంది. పేతురు దినాల్లో, ప్రభువు ఎందుకు రాలేదని కొందరు ఆశ్చర్యపోతున్నారు (2 పేతురు 3:3, 4). సమయాన్ని మనం చూచినట్టు దేవుడు చూడడని నొక్కి చెప్పిన పిమ్మట (8 వ.), ప్రభువు రాకడ ఎందుకు ఆలస్యం చేయబడుతుందో పేతురు వివరించాడు: "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు" (9 వ.). "ఆలస్యము చేయబడిన ప్రతి క్షణం సువార్త ప్రకటించు వరమైయుంది." హింసించేవారిని వెంటనే శిక్షించకపోవడంలోని ఒక హేతువేమంటే, మారుమనస్సు పొందడానికి ఆయన వారికి ఒక తరుణాన్ని ప్రసాదిస్తున్నాడు. (ఇది

వింతగా తోచవచ్చు, కాని తరువాత పాఠాలు యిది సత్యమని చూపుతాయి.)

కలతచెందుచున్న పరిశుద్ధులకు దేవుని జవాబులోని మూడవ భాగానికి తిరిగి వెళ్లదాం. 11వ వచనంలోని తరువాత భాగంలోని ఆలోచనలను జతచేసినప్పుడు, ప్రభువునొద్దనుండి యిలాటి హెచ్చరికను మనం పొందుతాం: "నా ఏర్పాటుల్లో నేను పని కలిగియున్నాను. ఆ ఏర్పాట్లు కొంత సమయం తీసికొంటాయి, కాని అవి జరుగుతున్నాయన్న సంగతిని ఎన్నడూ సందేహింపవద్దు. వాటిని తొందరపెట్టడానికి మీరేమీ చేయలేరు. గనుక మీరు వేచియున్నప్పుడు, సహనం కలిగియుండండి. మీరు విచారించడానికి బదులు, రక్షింపబడిన మీ స్థితి యొక్క దీవెనలను ఎంజాయ్ చేయండి!" మరో విధంగా చెప్పాలంటే, "నన్ను నమ్మండి; అంతా మంచిగానే ఉంటుంది."

"ఎందాక?" అని జనులు దేవుని అడిగిన సందర్భాలను మరోసారి చెక్ చేయండి. ప్రతిసారి కూడ, చివరిలో, పరిస్థితిని మంచిగా అయ్యేలా ప్రభువు చేశారు! రాబోయే రెండు పాఠాల్లో, హింసింపబడుతున్న తన ప్రజలకు సంబంధించి సమస్తం మేలు కలగడానికి దేవుడు ఏమి సంకల్పించాడో మనకు ఉద్రేకం కలిగించే ప్రదర్శన ఉంటుంది.[41] "సర్వలోకమునకు తీర్పు తీర్చువాడు న్యాయము చేయడా?" అని చెప్పినప్పుడు అబ్రాహాము సరిగా మాట్లాడాడు (ఆదికాండము 18:25బి).

**ఇప్పుడు దేవుని జవాబు**

నీకు నాకు బాధలు కలిగినప్పుడు, అవి ఎందుకు జరిగాయో అప్పుడప్పుడు మనకు అర్థమౌతాయి: కొన్నిసార్లు బైబిల్లో ఆ అంశం మీద ఒక లేఖనముంటుంది; ఎప్పుడైనా ఒకసారి మనం దాన్ని తెలిసికోవచ్చు కూడ. ఏదియెలాగున్నా, తరచుగా, మన విపత్తులకు న్యాయ సమ్మతమైన ఏ వివరణా దొరకదు. మనకు అర్థం కానప్పుడు, "మేలు జరగడానికి నాయందు నమ్మికయుంచు" అనేదే దేవుని జవాబు – ఆ జవాబుకు కూడ మూడు భాగాలున్నాయి:

(1) *"నన్ను నమ్ము: నీవు అర్థం చేసికోలేవు."* దేవుని దీర్ఘ కాలపు ఏర్పాట్లను మొదటి శతాబ్దపు క్రైస్తవులు ఎలా అర్థం చేసికోలేకపోయారో నీవు నేనును అర్థం చేసికోలేం. "ప్రశ్నించేవారికి ఉన్నదానికంటే దేవునికున్న అక్కరయే ఎక్కువ" అనే విషయం చూచాం – మొదటి శతాబ్దంలో ఎలాగో – అది నేటికిని సత్యమైయుంది.[42] లోకంలోని ఒక చిన్న అగోచరంపై మనం అక్కర కలిగియుంటాం, దేవుడైతే ప్రతి మనిషిని గూర్చి అక్కర కలిగియుంటాడు. మనం బాధలోనుండి విముక్తి కావాలని మనం అక్కర కలిగియుంటాం, అయితే మనకు ఏది ఉత్తమమైనదో దాని విషయమై దేవుడు అక్కర కలిగియుంటాడు. మనలను శ్రేష్ఠమైనవారలనుగా చేయగోరతాడు, ఎక్కువ సంతోషించేవారిగా దేవుడు మనలను చేయగోరతాడు.

దేవుడు యిలా అన్నాడు, "నా తలంపులు మీ తలంపులవంటివి కావు మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ... ఆకాశములు భూమికిపైన ఎంత యెత్తుగా ఉన్నవో మీ మార్గములకంటె నా మార్గములు మీ తలంపులకంటె నా తలంపులు అంత యెత్తుగా ఉన్నవి" (యెషయా 55:8, 9). అది నిజమైనందున, సామెతలు 3:5లోని హెచ్చరికకు

మనం లోబడాలి: "నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము."

(2) *"నన్ను నమ్ము: నేను నిన్ను గూర్చి అక్కర కలిగియున్నాను."* హతసాక్షులైన పరిశుద్ధులకు ఆయన యిచ్చిన తెల్లని వస్త్రములను దేవుడు మనకు కూడ వాగ్దానం చేశాడు (3:5), ఆయన వారికి తన ప్రేమను వ్యక్తపరచినట్టే మానక తన ప్రేమను ఆయన మనయెడలను వ్యక్తపరచుతున్నాడు. "యేసు నన్ను ప్రేమించును, ఇది నాకు తెలుసు" అని పిల్లలు పాడితే; "ప్రేమ నన్ను పైకెత్తింది" అని వయస్సు వచ్చినవారు పాడతారు. దానిలోని మాటలు నిజమని మనం నమ్ముతాం గనుక వాటిని మనం పాడతాం! యోహాను యిలా రాశాడు, "మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమయున్నది" (1 యోహాను 4:10). దేవుని ప్రేమ యొక్క అభయాన్ని పొంది, మన జీవితంలో ఏమి సంభవించినా సరే, మన క్షేమమే ఆయన హృదయాభిలాషయైయున్నట్టు – మనం ఎరుగగలం.

(3) *"నన్ను నమ్ము: అంతా సరియైపోతుంది."* సంగతులు ఎందుకు యిలా జరుగుతాయి ఆయన దాన్ని జరిగించబోయే సమయంలో దీనంతటిలో దేవుని ఏర్పాటు ఏమైయుంటుంది మనలో ఎక్కువ మంది తెలిసికోగోరతారు. పూర్వకాలం ప్రశ్నించుచుండిన పరిశుద్ధులకు ఏదో, ప్రాథమికంగా మనకు కూడ అదే సందేశం: "నెమ్మదిగా ఉండండి. ఓర్పు కలిగియుండండి. నేను నా ఏర్పాట్లను జరిగించుచుండగా, వేచియుండ నేర్చుకొనండి. ఇంతలో, నేను మీకిచ్చిన దీవెనలను అనుభవించండి!" దేవుని జవాబు ఖచ్చితంగా మనం కోరినదైయుండక పోవచ్చు, కాని మనకు నిజంగా అవసరమైనది అదే.

ఎరిగిన పాటలో ఈ మాటలున్నాయి:

> ఇంకను పరిశుద్ధులు తమ శ్రద్ధను కాపాడుకొంటు,
> "ఎందాక, యెందాక?" అని వారు కేక వేస్తారు:
> విలపించే రాత్రి త్వరలోనే
> ఉదయ గీతంగా ఉండబోతుంది.[43]

"ఎందాక?" అనే ప్రశ్నను గమనించు – అయితే, ఒకనాడు సమస్తము చక్కపెట్టబడు తుందనే నమ్మికను కూడ గమనించు. దీన్ని మరలా చెప్పనిమ్ము: మనకు బాధలు కలిగినప్పుడు, ప్రభువునందు నమ్మిక ఉంచడం మనం నేర్చుకోవాలి!

> … మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి, అప్పుడు మీరు స్థిరపరచబడుదురు … (2 దినవృత్తాంతములు 20:20).

> నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము … (కీర్తనలు 37:5).

> యెహోవా యెహోవాయే నిత్యాశ్రయదుర్గము యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి (యెషయా 26:4).

యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు, యెహోవా వానికి ఆశ్రయముగా ఉండును (యిర్మీయా 17:7).

## ముగింపు

"నీకు ప్రశ్నలున్నాయా? దేవునికి జవాబులున్నాయి!" కొన్ని ప్రశ్నలకు దేవుడు వెంటనే జవాబులిస్తాడు; తక్కినవాటికి ఆయన ఆలస్యం చేస్తాడు. బదులివ్వడానికి కొన్ని తగినవి కానందున వాటికి ఎన్నడూ ఆయన జవాబు యివ్వడు. దేవుని జవాబు ఏదైనా ఆయనదే సరియైనది – గనుక మనం ఆయనయందు నమ్మిక ఉంచాలి.

ఇంతకు ముందుగానే దేవుడు బదులిచ్చిన ఒక ప్రశ్న – తన వాక్యములో ఉంది. ఆ ప్రశ్న 1 పేతురు 4:17బిలో ఉంది: "దేవుని సువార్తకు అవిధేయులైనవారి గతి యేమవును?" 2 థెస్సలొనీకయులకు 1:7బి, 8లో జవాబుంది: "దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచువారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతో కూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే."

నీవు సువార్తకు లోబడేవరకు,[44] క్రొత్తగా జన్మించేవరకు,[45] దేవుని బిడ్డకున్న ప్రత్యేకమైన చూపు విధానాన్ని పొందలేవు. నీవు సువార్తకు లోబడవలసివస్తే, నేడే దాన్ని చేయుము!

---

## ఉపాధ్యాయులకు, సువార్తికులకు నోట్సు

"హతసాక్షుల కేక" అనే పేరు ఈ భాగానికి కొన్నిసార్లు వాడవచ్చు. మరొకటి "ఎందాక?" అని పేరు పెట్టవచ్చు, గత పాఠానికి నీవు ఆ పేరు ఉపయోగించినట్టయితే, ప్రకటన పుస్తకం, 1లో.

బలిపీఠం క్రిందనున్న పరిశుద్ధుల పటం సంయుక్త దర్శనం. "ఎందాక?" అని చిత్రం ఎడమవైపున పరిశుద్ధులు కేకలు వేస్తున్నారు. కుడివైపున దూత వారికి తెల్లని వస్త్రాలు యిస్తున్నాడు (పరిశుద్ధులు వేచియుండమని చెప్పబడినట్టు గుప్తం చేయబడింది). ఉదాహరణలలో దూత కన్పించడం యిదే తొలిసారి. అందువలన దూత రెక్కలతో ఉన్నట్టు Brian Watts చిత్రించలేదు. కెరూబులు, సెరాపులు రెక్కలు గలవారైనట్టు సింబాలిక్‌గా చిత్రింపబడ్డారు. ప్రజలకు కన్పించని దూతలకు రెక్కలున్నట్టు ఎక్కడా ప్రస్తావించబడలేదు (ఉదాహరణకు, లూకా 24:4; అపొ. 1:10 చూడు). ఈ వరుసలో దూతలు రెక్కలు లేకుండగనే చిత్రింపబడ్డారు.

---

సూచనలు

[1]*The First Christian Drama: The Book of Revelation* (Philadelphia: Westminster Press,

1955) ప్రకటన గ్రంథం మీద John Wick Bowman's ఉపయోగించిన పేరు. [2]"నీకు ప్రశ్నలున్నాయా? మావద్ద జవాబులున్నాయి" అని మా ప్రాంతంలో ఉపయోగిస్తారు. [3]9వ వచనంలో "సాక్ష్యము" అనే పదం *martus* అనే క్రియా వాచకంనుండి తర్జుమా చేయబడింది. "Martyr" అనే పదం దీనినుండి వచ్చింది. [4]ఎర్రని గుఱ్ఱాన్ని ఎక్కి వచ్చినవాని సందర్భంగా యిదే పదం ఉపయోగింపబడింది (6:4). [5]U.S. లోని ప్రతి రాష్ట్రానికి వేటను గూర్చిన చట్టాలుంటాయి. "open season"లో ఫలాని జంతువులను, పక్షులను వేటాడడానికి అనుమతి యివ్వబడుతుంది; అది "open season" కాకపోతే వేటాడడం చట్ట విరుద్ధమౌతుంది. [6]"Psyche" అనే ఈ పదంనుండి "psychology" అనేది, దానికి సంబంధించిన యితర పదాలు వచ్చాయి. [7]*Psuche* లేక "ప్రాణము" కేవలం వ్యక్తిని కూడ సూచింపవచ్చు (1 పేతురు 3:20; KJVతో పోల్చి చూడు). [8]కొన్నిసార్లు *psuche* అనేది మానవునిలోని అమరత్వపు భాగాన్ని కూడ సూచిస్తుంది. (ఉదాహరణకు, మత్తయి 10:28 చూడు). *Psuche* అనే పదం యొక్క భావాన్ని సందర్భం నిర్ణయిస్తుంది. [9]ఈ ఆత్మలు ఖచ్చితంగా ఎక్కడున్నాయన్న విషయంలో యోహాను కావాలనే తేటగా చెప్పనట్టున్నాడు. తరువాత, తీర్పును తప్పించుకొని హతసాక్షులు నేరుగా పరలోకానికి వెళ్లతారనే పారంపర్యం ప్రారంభమయ్యింది – కొన్నిసార్లు ప్రకటన గ్రంథాన్ని దానికి రుజువుగా వాడ ప్రయత్నించారు. తీర్పు కొరకు వేచియున్న ఈ ఆత్మలున్న సరియైన స్థలాన్ని చూపడం యోహాను ఉద్దేశం కాదు. లూకా 16లో – మంచి చెడ్డలకు సంబంధించిన ఆత్మలు తీర్పు కొరకు ఎక్కడ వేచియుంటాయో – అదృశ్య లోకాన్ని గూర్చి చర్చించబడింది. [10]మనిషికి అమరత్వమైన ఆత్మ ఉందనే వాస్తవాన్ని యెహోవా సాక్షులును యితర భౌతిక వాదులును నిరాకరిస్తారు. ఒక వ్యక్తి మృతిపొందినప్పుడు, దేవుని జ్ఞాపకాల్లోనే తప్ప ఆ మనిషి యొక్క ఉనికి లేకుండా పోతుందని వారు బోధిస్తారు. లేఖనానుసారము కాని స్థితి ప్రకారం, పునరుత్థానమనేది నిజంగా తిరిగి సృష్టింపబడడమే. ఇదియు ఈలాటి స్థితి కొన్నిసార్లు "ఆత్మ – నిదురించు" సిద్ధాంతమనబడుతుంది.

[11]ఈ పుస్తకంలో, "క్రైస్తవులు ప్రార్థించినప్పుడు" అనే పాఠంలో ఉన్న గుడారము యొక్క బొమ్మ చూడు. [12]ఇక్కడ ఏ బలిపీఠం ఉద్దేశింపబడిందనే విషయంలో వ్యాఖ్యానకర్తలు కొంతవరకు నిష్పక్షపాతంగా విభాగింపబడినా, ప్రకటన గ్రంథం ఒకే బలిపీఠాన్ని ప్రస్తావించినట్టు అనేకులు అంగీకరిస్తారు. [13]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 157. [14]ప్రభువైన యేసు "ఒక్కసారే" బలిగా అర్పింపబడినందున (హెబ్రీయులకు 10:10, 12), యిది బలులు అర్పించు బలిపీఠం కాదని కొందరు వాదిస్తారు (హెబ్రీయులకు 13:15; రోమా 12:1 కూడ చూడు). [15]ఈ సింబాలిజం ఆదికాండం 4:10ని మనకు గుర్తు చేయడానికి ఉద్దేశింప బడవచ్చు. [16]అనేక తర్జుమాలలో "Sovereign Lord" అని ఉంది. "Master" అనేది మంచి తర్జుమా. [17]ఇందునుబట్టి క్రొత్త నిబంధన ప్రామాణిక గ్రంథాల్లో ప్రకటన గ్రంథాన్ని కొందరు నిరాకరిస్తారు. గ్రంథం యొక్క నమ్మదగినతనం మీద పగతీర్చుకొనడాన్ని నొక్కి చెప్పి సవాలు చేస్తారు. ఇతరులు, "బలిపీఠం క్రిందనున్నవారు" క్రైస్తవులు అయ్యే అవకాశం లేదు గనుక వారు యూదులు అని తీర్మానించారు. ఏదియెలాగున్నా, వీరు మాత్రం నిస్సందేహంగా క్రైస్తవులే: (1) యోహాను ఏ కారణాన్ని బట్టి పరవాసిగా చేయబడ్డారో, అదే కారణాన్ని బట్టి వారు చంపబడ్డారు (1:9; 6:9). (2) క్రైస్తవులకు వాగ్దానం చేయబడిన బహుమానాన్ని వారు పొందారు (3:5). (3) (యూదులను కాదు) క్రైస్తవులను ఆదరించడానికే ప్రకటన గ్రంథం వ్రాయబడింది – హింసాకాండలో వారి పోరాటం యొక్క అర్థం ఏమో వారికి తెలుస్తుంది. [18]మత్తయి 5:39. [19]లూకా 23:34. తన్ను రాళ్లతో కొట్టుచున్నవారికొరకు కూడ స్తెఫను అదే విధంగా ప్రార్థించాడు (అపొ. 7:60). [20]నేరస్థులను శిక్షించడంలో న్యాయస్థానాలు బహు తరచుగా తప్పిపోతున్నందున కొందరు యిలా ఆలోచింప సాగారు. హేతువేమైనా, వ్యక్తిగతంగా పగ తీర్చుకొనడానికి గాని లేక అలా చేయమని యితరులను ప్రోత్సహించడం గాని క్రైస్తవులకు తగదు.

[21]నీవు దీన్ని ఏ రూపంగా ఉపయోగించినా, ఏదో ఒక విధంగా శ్రోతలు రెస్పాండ్ కావాలని అడుగు. [22]బుధవారపు రాత్రులు ఒక దానిలో Judsoniaలోని విద్యార్థులు – చిన్న పిల్లలకు కూడ స్వభావ సిద్ధంగా న్యాయమనే జ్ఞానముందని సూచించారు. [23]వ్యక్తిగతంగా గాని, రహస్యంగా గాని తప్పుకు ప్రతీకారం చేయడానికి వారు దేవునిచే నియమింపబడినవారని నమ్మిన వ్యక్తులవలన గొప్ప కీడు జరిగింది. "కీడు చేయువాని మీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతీకారము చేయు దేవుని పరిచారకులని" (రోమా 13:4సి) పౌర ప్రభుత్వాన్ని గూర్చి చెప్పబడింది. అయితే వ్యక్తిగతమైన పగ సాధనకు ప్రతీకార చర్య కాకూడదు. [24]ఉదాహరణకు, పౌలు తన సొంత సలహానే తీసికొంటున్నాడు, 2 తిమోతి 4:14 చూడు. [25]Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation,* The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 73. [26]ఇవ్వబడిన ఉదాహరణతలో పాటు కీర్తనలు 6:3; 35:17; 74:9–11; 79:5; 80:4; 89:46; 90:13; యెషయా 6:11; యిర్మీయా 47:6; జెకర్యా

1:12లను చూడు. [27]2 పేతురు 3తో పలు సమాంతరాలను గీయవచ్చు, దేవుని కాలమానంతో కొందరికి సమస్య ఉన్నట్టు అది ప్రస్తావిస్తుంది. ఈ లేఖన భాగం తరువాత ఈ పాఠంలో ప్రస్తావించబడింది. [28]"A world gone mad" అనే దానికి నీవు ప్రస్తుతపు ఉదాహరణలివ్వవచ్చు. [29]వారికి వస్త్రాలిచ్చిందెవరు? "విశ్రమించుడని" వారికి చెప్పిందెవరు? దూతలు వారికి తెల్లని వస్త్రములను యిచ్చియుండవచ్చు (హెబ్రీయులకు 1:13, 14). హెచ్చరిక బలిపీఠంలోనుండే వచ్చినట్టుంది (9:13 చూడు). కార్యానికి, మాటలకు వెనుక దేవుడు ఉండడమనేది ప్రాముఖ్యం. [30]యెషయా 6:11 మినహాయింపైయుండవచ్చు.

[31]యోబు ఫిర్యాదులకు దేవుడు నేరుగా బదులివ్వలేదని సమాంతరం గీయవచ్చు, కాని గ్రహించడానికి యోబు యొక్క అసమర్థతను నిరూపించడానికి ఆయన ప్రశ్న పరంపరలను ఉపయోగించాడు. [32]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse)*, The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 67. [33]6:11లోని గ్రీకు పదం *stole* "వస్త్రం" దీన్ని ("sto-lay" అని పలుకుతారు). "ఇది పొడవైన జూలు వస్త్రం" (Homer Hailey, *Revelation: An Introduction and Commentary* [Grand Rapids, Mich.: Baker Book House, 1979], 196). ఈ ప్రత్యేకమైన పదం ప్రకటనలో ఉపయోగించడం యిదే మొదటిసారి (అది తరువాత 7:9, 13; 22:14లో మరల ఉపయోగించబడింది), కాని 1:13లో "పాదముల మట్టుకు దిగుచున్న వస్త్రం" అనేదానివలెనే అది సూచింపబడింది. ఎక్కువ సాధారణమైన పదం "వస్త్రము"లనేది 3:4, 5, 18; 4:4; 16:15; 19:13, 16ల్లో కన్పిస్తుంది; "robe" లేక "garment" అనే రెండు మాటల మధ్య ప్రకటనలో చెప్పుకోదగినంత వ్యత్యాసమేమీ లేదు. [34]"ఉరుముతున్న డెక్కల ధ్వనులు" అనే పాఠం 6:2పైన నోట్సును ప్రకటన, 2లో చూడు. జయించినవారు తెల్లని వస్త్రములు ధరించుకునే ఉదాహరణల కొరకు, 7:9, 19:14లను చూడు. [35]Bowman, 51. ఆ దినాల్లో సందర్భానికి తగిన వస్త్రాలు ధరించడం అవసరమన్నట్టుంది – మత్తయి 22:11–13లో. [36]"కొంచెము కాలము" అనేది కావాలని తేటబడకయుంది. ("కొంచెము కాలము" దేనితో పోల్చితే?) హింసాకాండ నిరంతరము కొనసాగదని పరిశుద్ధులకు అభయమియ్యడానికి ఉద్దేశింపబడింది; దానికి అంతముంది; ముగింపుకు వస్తుంది. [37]*The New Testament: An American Translation*, ed. Edgar J. Goodspeed (Chicago: The University of Chicago Press, 1923), 460. [38]లెక్కించడానికి మీ ప్రాంతంలో ఏది సహకారిగా ఉపయోగిస్తారో దాని పేరు చెప్పలేదు. నేను Ukraineలో ఉన్నప్పుడు, కొంతమంది వ్యాపారులు గణితము నేర్పుటకు ఉపయోగించు పూసల చట్టాన్ని ఉపయోగిస్తున్నారు. [39]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 107. [40]భక్తుల యొక్క మరణాన్ని మనం చూచినట్టు దేవుడు చూడడని సూచింపవచ్చు (కీర్తనలు 116:15).

[41]19:2కు నీవు తిప్పి చూడవచ్చు. "ఆయన తీర్పుతీర్చి తన దాసుల రక్తమును బట్టి దానికి ప్రతిదండన చేసెను." [42]ఉపయోగింపగల ఆలోచన యిక్కడ ఉంది: "నీకు నాకు తొలిచిన త్రోవ దర్శన ముంది." "టెనల్ విజన్‌కు" సంబంధించిన ఉదాహరణను నీ శ్రోతలకు అర్థమయ్యేలా చెప్పు లేక తన చుట్టు సంభవించేవాటిని చూడలేనివాని యొక్క ఉదాహరణను వివరించు. [43]S. J. Stone "The Church's One Foundation," *Songs of the Church,* ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1977). ఆ పాట మీ పుస్తకంలో ఉంటే ఉపయోగించు. [44]సువార్తకు ఎలా మనం "లోబడతామో" రోమా 6:3, 4, 17, 18 ఉదహరిస్తుంది. (యేసు మరణం, సమాధి, పునరుత్థానాల సువార్త): మనం మన విశ్వాసం, మారుమనస్సుతో మన పాపం విషయమై చనిపోయి; బాప్తిస్మమందు (ముంచడంలో) మనం సమాధి చేయబడి, నూతన జీవం పొంది నడుచుకొనడానికి లేపబడతాం. [45]యోహాను 3:3, 5; 1 పేతురు 1:22, 23.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. అయిదవ ముద్రను విప్పినప్పుడు యోహాను ఏమి చూచాడు?
2. 6:9, 10 దృశ్యం కలిగించే యింప్రెషన్‌ను వర్ణించడానికి నీవు ఏ మాటలు వినియోగిస్తావు? బలిపీఠము క్రిందనున్న పరిశుద్ధులవలె నీవెప్పుడైనా ఫీలయ్యావా?
3. బలిపీఠం క్రింద ఉన్నవారెవరు? వారికి ఏమి సంభవించింది?
4. "బలిపీఠము క్రింద" అనే వర్ణనలో ఉన్న ప్రాముఖ్యత ఏమి?
5. హతసాక్షులు న్యాయ విచారణకు కేకలువేసింది నిన్ను కలవరపరచిందా? క్రైస్తవ డాక్యూమెంటులో ఆలాటి తత్వానికి తావున్నట్టు నీవు తలంచుతావా?
6. "సమానంగా ఉండగోరడం" సహజమా? అది సరియేనా?
7. వ్యక్తిగతంగా పగతీర్చుకొనడానికిని దైవ న్యాయానికిని మధ్య వ్యత్యాసాన్ని చర్చించు.
8. దుష్టులను శిక్షించడంలో దేవుడు దీర్ఘకాలాన్ని తీసికొనడం నీకు ఆశ్చర్యం కలిగించిందా? ఆలాటి ప్రశ్నలు ఎప్పుడు తప్పవుతాయి?
9. పాఠం ప్రకారం, 6:11లో ఏ ప్రాథమిక జవాబు గుప్తమైయుంది? ఈ జవాబుకున్న మూడు భాగాలను చర్చించు.
10. బలిపీఠము క్రిందనున్నవారికి తెల్లని వస్త్రాలు యివ్వబడడంలోని ప్రాముఖ్యత ఏమి?
11. 6:11లో "విశ్రమించడం" అనే మాటకు అర్థమేమి?
12. మొత్తం మీద దేవుని సంకల్పమంతటిని మనం ఎల్లవేళలా అర్థం చేసికోగలమా? మనకు అర్థం కాని సంగతుల విషయంలో ఏమి చేయాలి?



బలిపీఠము క్రిందనున్న ఆత్మలు (6:9)